మొదటి విడత పిచికారి పనులకు శ్రీకారం

ఎంపిహెచ్ఓ పొట్టంగి సన్యాసిరావు వెల్లడి

విశాలాంధ్ర-హుకుంపేట : ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల 12 సచివాలయంలో 72 గిరి గ్రామాల్లో దోమల నివారణ పిచికారి కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపిహెచ్ఓ పొట్టంగి సన్యాసిరావు తెలిపారు. పాతకోట సబ్ సెంటర్ పరిధిలో గల మంగలి మామిడి, పాతకోట గ్రామంలోని దోమల నివారణ చర్యల్లో భాగంగా గురువారం స్థానిక సబ్ సెంటర్ హెల్త్ అసిస్టెంట్ గండేరి మురళి ఆధ్వర్యంలో ఏసిఏం 5 శాతం దోమల నివారణ మొదటి విడత పిచికారి (స్ప్రేయింగ్) పనులకు వైద్య సిబ్బంది శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో పాతకోట సచివాలయం గ్రామంలోని 685 గిరిజనుల నివాస గృహాలకు దోమల నివారణ పిచికారి పనులను చేప ట్టారు. స్ప్రింగ్ పనులు నిర్వహణ అనంతరం దోమలు వ్యాప్తి చెంద కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు వైద్య సిబ్బంది అవగా హన పరిచారు. దోమ కాటు వల్ల మలేరియా వ్యాధి సోకే అవకాశము న్న నేపథ్యంలో నివాస గృహాల చుట్టు ప్రక్కలను ఎప్పటికప్పుడు శు భ్ర పరచు కోవాలని సూచించారు. అలాగే దోమల నివారణ పిచి కారీల ను గిరిజనులు వినియోగించు కోవా లన్నా రు.మొదటి విడతగా ప్రారం భించిన పిచికారి పనులను చేపట్టా ల్సిన 72 గ్రామాల్లో

దశల వారీగా పూర్తి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ బొండ మోహన్, స్థానిక సచివాలయ సిబ్బంది. డిజిటల్ అసిస్టెంట్ బాలన్న, వెల్ఫర్ అసిస్టెంట్ వెంకట్రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభి, మహిళా పోలీస్ నీలిమ, ఆశవర్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-జీ కే వీధి: పాడేరు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి విశ్వేశ్వర రాజు అరకు పార్లమెంటు అభ్యర్థి తనుజారాణి గెలుపుకై జీకే వీధి మండలం, లో విస్తృత ప్రసారం చేస్తున్నామని వైసీపీ జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్ ఎంపీపీ బోయిన కుమారి సొసైటీ చైర్మన్ వంతల అరుణకుమార్ స్థానిక సర్పంచ్ సుభద్ర తెలిపారు. మండలంలోని జీకే వీధి పంచాయతీ వై గొందిపల్లిలో అధికారి వైఎస్ఆర్సిపి పార్లమెంటు అసెంబ్లీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా గ్రామ గ్రామన విస్తృతంగా ప్రసారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ను అన్ని గ్రామాల్లో తెలియజేసి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుకై కృషి చేయాలని కోరారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా మళ్లీ లబ్ధిదారులకు ముంగిట్లోచేరాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ ప్రభుత్వం రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాగమణి రాజులమ్మ రాంబాబు కుర్ర త్రినాథ్ వై.గొందిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో కొత్తపల్లి గీత విస్తృత పర్యటన

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అరకు ఎంపీ కొత్తపల్లి గీత ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఇప్పటికే ఆమె పార్వతీపురం, అరకు, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృత పర్యటన చేపట్టిన ఆమె తాజాగా సాలూరు పరిధిలో పలు ప్రాంతాల్ని చుట్టుముట్టేశారు. పాచిపెంట, సాలూరు, మక్కువ ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు, కార్యకర్తల్ని కలిసిన ఆమె ఎంపీగా తనను కమలం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా కూటమి అభ్యర్థుల్ని కూడా ఎమ్మెల్యేలుగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పాచిపెంట మండలంలో జరిగిన సమావేశంలో కొత్తపల్లి గీత మాట్లాడుతూ తనకు ఈ మండలంతో మంచి అవినాభావ సంబంధం ఉందని, గతంలో గీతాస్ సొసైటీ చెప్పట్టిన అనేక సేవా కార్యక్రమాల ద్వారా అధిక సంఖ్యలో ఇక్కడి వారు లబ్ధి పొందారని గుర్తు చేసుకున్నారు. 2014లో తాను వైసీపీ తరఫునే ఎంపీగా గెలిచినప్పటికీ కొద్ది వ్యవధిలోనే వైఎస్ జగన్‌తో విభేదించానన్నారు. అప్పటి నుంచి అన్ని పార్టీలతోనూ సమన్వయంతో ముందుకెళ్లడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ ఓ మాటన్నారని, ప్రజాప్రతినిధిగా గెలిచిన తర్వాత రాజకీయాలకతీతంగా ప్రజలకు పని చేయాలని.. మోడీజీ ఆదేశాల మేరకే తాను అందరితో కలిసి పనిచేశానని గుర్తు చేశారు.

ప్రాజెక్టుల్ని తీసుకొస్తా.... తాను ఎంపీగా గెలిచాక అనేక ప్రాజెక్టుల్ని తీసుకు వస్తానని కొత్తపల్లి గీత స్పష్టం చేశారు. గతంలో తాను ఓ ప్రాంతీయ పార్టీలో పని చేశానని, ఇప్పుడు బీజేపీ వంటి జాతీయ పార్టీలో ఉన్నానని తెలిపారు. అందుకే అనేక అభివృద్ధి పనుల్ని చేపడతానని, వివిధ ప్రాజెక్టుల్ని తీసుకు వచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో 25మంది ఎంపీల్లో ఏ పార్టీ సపోర్టూ లేకుండానే తాను అనేక ప్రశ్నలడిగానని, 97 శాతం హాజరయ్యానని, అనేక డిబేట్లలో పాల్గొన్నానన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపిద్దాం... జగన్‌కు బహుమతిగా ఇద్దాం

విశాలాంధ్ర-జి మాడుగుల : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు లిశ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఓటర్లను అభ్యర్థించారు. జి.మాడుగుల మండలం వంతల పంచాయతీ చింతగొంది, వంతల, దేగలరాయి, గత్రాయి గ్రామాలలో భాగ్యలక్ష్మి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీగా లిగుమ్మ తనూజ రాణిలిని, ఎమ్మెల్యేగా మత్స్యరాస విశ్వేశ్వరరాజుని గెలిపించాలని కోరారు. ఆదివాసీలకు జగన్మోహన్ రెడ్డి అండగా నిలబడ్డారని ఈ ఎన్నికల సమయంలో ఆయనకు మనం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రెండు ఓట్లూ ఎమ్మెల్యే, ఎంపీలకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇద్దామన్నారు. వచ్చేనెల 13వ తేదీన ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మత్స్య కొండంనాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక జడ్పిటిసి మత్స్యరాస వెంకటలక్ష్మి, మండల జెసిఎస్ కళ్యాణ్, ఎంపీటీసీ జిఎస్ దొర, యు.రామకృష్ణ, ఎంపీటీసీ విజయకుమారి, జీకే వీధి జడ్పిటిసి శివరత్నం, సీనియర్ నాయకురాలు పార్వతమ్మ, గిడ్డి విజయలక్ష్మి, మన్మధరావు, చిన్నారావు, నారాయణరావు, శ్రీను, రమణరావు, రమణ కొండబాబు, టి.బాలు, సర్పంచులు, ఎంపీటీసీలు గృహసారదులు నామినేటెడ్ పదవులూలో ఉన్నా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు సహకరించండి

వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి. జమాల్ బాషు

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : ప్రపంచ మలేరియా దినోత్సవ0 సందర్భంగా గురువారం పాడేరు పాత బస్సు స్టాండ్ కూడలి నుంచి "ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం కోసం మలేరియా వ్యతి రేఖ పోరాటాన్ని ఉధృతం చేద్దాం " అనే నినాదంతో నిర్వహించిన ర్యాలిని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి. జమాల్ బాషు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా లో మలేరియా నివారణ లో భాగస్వాములు కావాలని కోరారు. ర్యాలి లో మలేరియా నివారణ కు చేపతవలిసిన చర్యలను నినదించారు. ప్రజల్లలో మలేరియా నిర్మూలన పట్ల అవగహన పెరగాలి అని సూచించారు. తీవ్రమైన తలనొప్పి, చల్లి తో కూడిన జ్వరం, చమటలు పట్టడం, వాంతులు, వికారం లాంటి లక్షణాలను మలేరియా లక్షణాలుగా భావించి తగు చికిత్స తీసుకోవాలన్నారు. ముఖ్యంగా దోమల నివారణకు ఇంటిలోపల బయట నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమతెరలు వినియోగించాలిని సూచించారు. జిల్లా లోని అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాలీలు సభలు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పి ఎస్ ఎస్ ప్రసాద్, మలేరియా, వైద్య శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆఖరి రోజు అరకు అసెంబ్లీ నియోజకవర్గానికి 12 నామినేషన్లు

మొత్తం 44 నామినేషన్లు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: నామినేషన్ల పర్వం ముగిసింది. ఆఖరి రోజు అరకు అసెంబ్లీ నియోజక వర్గానికి 12 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, ఐటిడి ఏ, పి. ఓ. వి. అభిషేక్ గురువారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శెట్టి గంగాధర స్వామి, బిజెపి అభ్యర్థి పాంగిరాజారావు నామినేషన్లు దాఖలు చేసారు. కమ్మిడి నిర్మల రెండు సెట్లు, సమిర్ది గులాబి వంతాల రామన్న, స్వతంత్ర అభ్యర్థులు చెండా ఏలియా, పి. రామకృష్ణ, మొస్య సుజాత, తాంగుల రామదాసు, దురియా సాయిబాబా, సమిర్ది భవాని ఒక్కొక్క నామినేషను సమర్పించారు. ఈనె 18 వ తేదీ నుంచి నామినేష్ల స్వకరణ ప్రారంభించారు. 18వ తేదీన నామినేషన్లు దాఖలు ఏవీ కాలేదు. 19 వ తేదీన ఆరు, 20 వతేదీన రెండు, 22 న ఐదు, 23న ఆరు, 24న 13 నామినేషన్లు, 25న 12 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన పరిశీలకులు సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను సాదారణ పరిశీలకులు కె. వివేకానందన్ పరిశీలించారు. అరకు అసెంబ్లీ నియోజక వర్గం నామినేషన్ ప్రక్రియను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.

సీపీఎం అభ్యర్థికి సంపూర్ణ ప్రజాదరణ

సిపిఎం చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ్

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రచారానికి వెళ్తున్న సిపిఎం పార్టీ అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స కు సంపూర్ణ ప్రజాదరణ లభిస్తుందని ఆ పార్టీ చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనుంజయ్ అన్నారు. గురువారం లంబసింగి వారపు సంతలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం అరుకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, నిత్యం ప్రజల పక్షాన పోరాడే సీపీఎం పార్టీ నుండి ప్రజాప్రతినిధులు ఉంటేనే ఏజెన్సీకి, సమాజానికి మంచిదని ప్రజలు నమ్ముతున్నారన్నారు. విద్యావంతులైన మేధావులు గిరిజన ప్రాంత అనేక వర్గాలు ఆలోచించాలని గడిచిన కాలమంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రానికే కాకుండా ముఖ్యంగా

గిరిజన ప్రాంతంలో హక్కులు, చట్టాలు అమలు చేయకుండా కాలం గడిపేసాయని, గిరిజన ప్రాంత వైసిపి ప్రజాప్రతినిధులయితే పదవి, సంపాదనలకు తప్ప గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ఆలోచన చేయలేదన్నారు. కేంద్రంలోని మతోన్మాద బిజెపి రాష్ట్రానికి అన్ని విధాల ద్రోహం చేసిందని, అలాంటి బీజేపీతో పొత్తు పార్టీలు టిడిపి ,జనసేన లు కలిసి సార్వత్రిక ఎన్నికల తర్వాత గెలిచి గిరిజన ప్రాంతాన్ని మరింత అన్యాయం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. మరో పక్క అధికార వైసిపి ఈ ఐదేళ్ల కాలంలో గిరిజనులకు ఏ విధమైన అభివృద్ధికి తోడ్పడే పనులు ప్రభుత్వం ద్వారా చెయ్యకపోవడమే కాకుండా బోయ వాల్మీకులను ఎస్టీలో కలపడానికి తీర్మానం చేసిందని, జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు కనీసం కేబినెట్ లో చర్చించకుండా ఈ విధంగా గిరిజన నిరుద్యోగ యువతకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా సమస్యలపై కట్టుబడి పోరాడుతున్న ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం పార్టీ అరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అప్పలనర్స ను అత్యధిక మెజారిటీతో గెలిపించి గిరిజన హక్కుల రక్షణకై పార్లమెంటుకు పంపవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు సాగిన చిరంజీవి, పాంగి జీవన్ కృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటనలు, పెయిడ్ ఆర్టికల్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి

వ్యయ పరిశీలకులు పంకజ్ సింగ్

విశాలాంధ్ర-పాడేరు : ఎన్నికలకు సంబంధించి పోటీలో ఉన్న అభ్యర్థులు, పార్టీలకు సంబంధించిన ప్రకటనలు, పెయిడ్ ఆర్టికల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిరంతర నిఘా ఉండాలని వ్యయ పరిశీలకులు పంకజ్ సింగ్ ఆదేశించారు. గురువారం వ్యయ పరిశీలకులు, జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ లోని వివిధ ఎన్నికల విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దినపత్రికలు, వివిధ చానళ్లను నిరంతరం పరిశీలించి ప్రకటనలు, పెయిడ్ ఆర్టికల్స్ గుర్తించి వ్యయ అధికారులకు అకౌంటింగ్ బృందాలకు నివేదికలు అందించాలని సూచించారు. అదేవిధంగా ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు కూడా క్షేత్ర స్థాయిలో నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. సి విజిల్, ఫిర్యాదుల విభాగాలను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. కార్యక్రమములో జిల్లా కలక్టర్ ఎం. విజయ సునీత, డి ఆర్ ఒ బి. పద్మావతి, వివిధ విభాగాల నోడల్ అధికారులు పి. గోవింద రాజులు, సాయి నవీన్, శివయ్య, రమేష్ కుమార్ రావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

స్థాపితం : 1952

విశాలాంధ్ర

తెలుగు జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ క్రింది తెలుపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.

కావాల్సిన ప్రాంతాలు :

డుంబ్రిగుడ, కొయ్యూరు

సంప్రదించవలసిన నెం : యర్రయ్యరెడ్డి

7989138129,7386603589

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు ప్రచారం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పెదబోగీల గ్రామంలో గురువారంనాడు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారంను పార్వతీపురం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావులు నిర్వ హించారు. గ్రామంలోని గడప గడపకు వెళ్ళి ప్రజలను కలిసి అందరికీ మేలు చేసిన వైఎస్ఆర్సీపీ అదినేత వైయస్ జగన్మోహన్రెడ్డికు మరో అవకాశం ఇవ్వాలని,అందరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎంపీ,ఎమ్మెల్యేలుగా పోటీ చేయుచున్న తమను గెలిపించాలని అభ్యర్థించారు. తాను చేసిన అభివృద్ధిని చూసి రెండోసారి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో ఆయనకు ఘనస్వాగతం పలికి,మహిళలు హారతులు ఇచ్చి ఆశీర్వాదములను అందజేసారు.ఈకార్యక్రమంలోఏపీ టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, మాజీ ఎమ్మెల్యే సవరపు జయమణి, మండల పార్టీఅధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ మామిడిబాబ్జీ, పోల ఈశ్వర నారాయణ, కె రత్నాకర్,పోల సత్యనారాయణ, ఆర్వీ పార్థసారథి, ఎస్ గౌరీ కిరణ్,బురిడి సూర్యనారాయణ, కూర్మారావు, కురమాన శ్రీను, ఎస్ కిరణ్ తదితరులతో పాటువివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల శాంతియుతంగా జరిగేందుకు సహకరించాలి : ఎస్ఐ రాజేష్

విశాలాంధ్ర-సీతానగరం : గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఎస్సై ఎం.రాజేష్ తెలిపారు.మండలంలోని జోగమ్మపేట గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి గూర్చి వివరించారు. గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి గొడవలు జరిగిన, తగాదాలు జరిగిన కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల నియమావళి తూచా తప్పకుండా గ్రామస్తులు పాటించి ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కును వేయడం మన సామాజిక బాధ్యతని, ఓటుహక్కును ప్రశాంత వాతావరణంలో వేసేలా పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకుంటుందన్నారు. అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ, సబ్ డివిజన్ ఏఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐతర అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగు ప్రశాంతంగా జరిగేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. తప్పనిసరిగా ఎన్నికల నియమావళి పాటించి ప్రతిఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయనతోపాటు గ్రామపెద్దలు, యువత పాల్గొన్నారు.

11 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు... 19 సెట్లు నామినేషన్లు

కురుపాం రిటర్నింగ్ అధికారి వి.వెంకట రమణ

విశాలాంధ్ర-కురుపాం: రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నామినేషన్ వేసేందుకు ఏప్రిల్ 25సాయంత్రం మూడు గంటలు గడువు ముగిసిన సమయానికి 19సెట్లు నామినేషన్లు 11మంది అభ్యర్థులు దాఖలు చేసినట్లు కురుపాం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.వెంకట రమణ ప్రకటించారు.వైసీపి(4), తెలుగు దేశం(4) పార్టీ,సిపిఐ(ఎం)(4), బిఎస్పీ (1)నాలుగు పార్టీలు కాగా స్వతంత్ర అభ్యర్థి లుగా ఏడుగురు నామినేషన్లు దాఖలు చేసినట్లు ప్రకటించారు.

వైఎస్ఆర్సిపి అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి ప్రచారం

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలంలో సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో వైఎస్ఆర్సిపి అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి ప్రచారంలో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలంలో పులిగూడా, వత్తడ, ఒప్పంగి, లప్పటి, లుంబెసు, ఆమిటి, గదభవలస తదితర గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేసిన రోడ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు గురించి వివరించి. జగనన్న ప్రభుత్వం ఐదేళ్లలో సంక్షేమం, ప్రతి ఇంటి వద్దకు వచ్చి వాలంటీర్ల చేతుల మీదుగా బటన్ నొక్కి పెన్షన్, రేషన్ అందజేయడం జరుగుతుంది. గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందజేయడం, డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వడం జరిగింది. ఇంత అభివృద్ధి చేశాము కనుకే, ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా తనూజా రాణిని ఈసారి ఎన్నికలలో ఓటు వేసి మరల జగనన్న ప్రభుత్వాన్ని తీసుకువద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.దీనమయ్య, వైస్ ఎంపీపీ ఎన్ శేఖర్, గుమ్మ లక్ష్మీపురం సర్పంచ్ గౌరీ శంకర్రావు, జడ్పిటిసి రాధిక, గోరిశెట్టి గిరిబాబు, ఎన్ గోపాల్‌రావులు, సర్పంచులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-బెలగాం/గుమ్మలక్ష్మీపురం : రక్తహీనత నివారణపై దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు స్పష్టం చేశారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన పిహెచ్సిల వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని జీఎల్ పురంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు, శిశువులు, కిశోర బాలికల్లో రక్తహీనతగా గుర్తిస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టి హిమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందే వరకు పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. మొదటి త్రైమాసికంలోనే గర్భిణీల రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తద్వారా హైరిస్క్ గర్భిణీలను గుర్తించవచ్చని తెలిపారు. శిశు ఆరోగ్య పర్యవేక్షణ అవసరమని టీకాలు, బరువు, శ్వాస ప్రక్రియ తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు. ఫ్రిజం10 పక్కగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాలలో జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జ్వర నిర్ధారణ సత్వరమే జరపాలన్నారు. వేసవి రీత్యా వడదెబ్బ, డీ హైడ్రేషన్ పై ప్రజల్లో అవగాహన కల్పించి, జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతీ ఆరోగ్య కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు, ఆర్బిఎస్కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఘుకుమార్, ఎఫ్పివి ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంతిని వినోద్ కుమార్, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకులను కలిసిన కలెక్టర్, ఎస్పీలు

విశాలాంధ్ర-పార్వతీపురం : సార్వత్రిక ఎన్నికలు నిర్వహణకు ఎన్నికల కమిషన్ నియమించిన సాధారణ, శాంతిభద్రతల పరిరక్షణ పరిశీలకులు ప్రమోద్‌కుమార్ మెహర్ద, నయీం ముస్తఫా మన్సూరి లను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం స్థానిక పోలీస్ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకలెక్టర్, జిల్లాఎస్పీ ఎన్నికల పరిశీలకులకు పుష్పగుచ్చాన్ని అందించి సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంతంగా నిర్వహణకు అమలు చేస్తున్న ప్రణాళిక, సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద తనిఖీలు, పటిష్ట నిఘా తదితర అంశాలపై కలెక్టర్, ఎస్పీలు వివరించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. ఖచ్చితమైన ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుతోపాటు, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అనుసరించాల్సిన విధానంపై చర్చించారు.

జెఈఈ మెయిన్స్ వేదాంత విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-బెలగాం : జాతీయ పరీక్షల విభాగం (ఎన్.టి.ఎ) బుధవారం అర్ధరాత్రి విడుదల చేసిన జెఈఈ మెయిన్స్ (సెషన్-2) తుది ఫలితాలలో పార్వతీపురం వేదాంత విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరుస్తూ వరుస మూడు సంవత్సరాలుగా హేట్రిక్ విజయాలతో సత్తా చాటారు. ఆల్ ఇండియా స్థాయిలో సీనియర్ విద్యార్థి తుమిడి సుజిత్ కుమార్ 1893 ర్యాంక్ సాధించి వేదాంత చరిత్రలో అద్భుత ఘట్టాన్ని ఆవిష్కరించారని కళాశాల చీఫ్ మెంటర్ డాక్టర్ పెంట అప్పారావు, ప్రిన్సిపాల్ ఎస్ఎల్ నాయుడు తెలియచేశారు. సుజిత్ తో పాటు అడ్వాన్స్ కు అర్హత సాధించిన వేదాంత విద్యార్థుల పర్సంటైల్ వివరాలు : తుమిడి సుజిత్ కుమార్ (96.33) 240310377152, కోరాడ దర్శిని (91.10) 240310448439, దొడ్డి హర్షవర్ధన్ (88.02) 240310499237, కొంపల్లి సుహర్షిణి (85.44) 2403104 44483, బూరాడ కోమలి (84.80) 240310494964, పొడియాడ విష్ణు వర్ధన్ (82) 240310479287. ఇంతటి ఘన విజయాలను సాధించిన వేదాంత ఎంపిసి విద్యార్థులను కళాశాల అధ్యాపకులంతా అభినందనలతో ముంచెత్తారు.

కూటమి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థిగా బోనెల విజయ్ చంద్ర నామినేషన్

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం శాసనసభ నియోజకవర్గంనుండి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థిగా బోనెల విజయ్ చంద్ర గురువారం నాడు ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కె.హేమలతకు అందజేశారు. అతనిభార్య కత్తుల అనిత కూడా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన మూడు పార్టీల కీలక నేతలు ఎంపీఅభ్యర్థి కొత్తపల్లి గీత, బొబ్బిలి ఎంఎల్ఏ అభ్యర్థి బేబీ నాయనా,మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ ,మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, జనసేనకు చెందిన ఆదారు మోహనరావు, బాబు పాలురు, గొట్టాపు వెంకటనాయుడులు, బార్నాల సీతారాం, కొలా మధు తదితరులతో పాటు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు, మహిళలతో కలిసి ర్యాలీగాపాత బస్ స్టాండ్ నుండి బయలుదేరి పార్వతీపురం ఆర్డీఓ కార్యాలయంకు చేరుకొని నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేసారు.

టికెట్ ఎవరకి ఇచ్చినా పార్టీ విజయానికి కృషి చేస్తాం

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సిగడాపు

విశాలాంధ్ర-సాలూరు రూరల్: సాలూరు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ ఎవరకి టికెట్ ఇచ్చినా వారి విజయానికి కృషి చేస్తామని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సిగడాపు.బంగారయ్య అన్నారు.గురువారం పట్టణంలో వామపక్ష నాయకులతో కలసి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇండియా కూటమి అభ్యర్థులు విజయం సాధించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కూటమిలో భాగంగా అరుకు పార్లమెంటు స్థానం సిపిఎం పార్టీకి,సాలూరు అసెంబ్లీ స్థానం కాంగ్రెస్ పార్టీకి కేటాయించారన్నారు.అరుకు ఎంపి స్థానానికి ఇండియా కూటమి అభ్యర్థిగా పాచిపెంట.అప్పలనర్సయ్య పోటీ చేస్తున్నారని వారికి సహకరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సాలూరు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరకి టికెట్ ఇస్తే వారికి సహకరిస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ టికెట్ పై ఉన్న ప్రతిష్ఠంభన ఈనెల 29వ తేదీకి స్పష్టత లభిస్తుందన్నారు.

పోరాటల పార్టీకి ప్రజలు సహకరించాలి... ఎస్.వై.నాయుడు అరుకు పార్లమెంట్,సాలూరు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి కోసం అనునిత్యం పోరాడుతున్న వామపక్ష పార్టీలకు ప్రజలు మద్దతు తెలపాలని సిపిఎం నాయకుడు ఎస్.వై.నాయుడు అన్నారు. సాలూరు నియోజక వర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందలేదన్నారు. జీగిరాం జ్యూట్ మిల్ తెరిపించేందుకు 42 రోజులపాటు నిరాహార దీక్ష చేపట్టామన్నారు. ప్రభుత్వ ఐటిఐ గత 15 సంవత్సరాల గా అద్దె భవనంలో నడుస్తుందన్నారు.గత పాలకుల వైఫల్యమే దీనికి కారణమన్నారు.సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన అవగాహన ఉన్న ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఆటోనగర్‌లో మౌలిక వసతుల కొరత - సిపిఐ నాయకులు సిద్దాబత్తుల : సాలూరు లో లారీ పరిశ్రమ పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు

అధిక.మగ ఉన్నాయి.గతంలో లారీ కార్మికుల శ్రేయస్సుకోసం ఆటో నగర్ నిర్మించి వారికి షాపులు కేటాయించడం జరిగిందన్నారు.నేటికి కూడా ఆటోనగర్‌కి మౌళికవసతుల కల్పించక పోవడం పాలకుల వైఫల్యం అన్నారు.ఎన్నికల ప్రచారం లో ఆటోనగర్ అభివృద్ధి కోసం హామీలిచ్చే రాజకీయ పార్టీలు ఎన్నికల తరువాత అభివృద్ధి విస్మరిస్తున్నారన్నారు.ఇండియా కూటమి విజయానికి ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుండరీకాక్ష నాయుడు,వామపక్షనాయకులు మర్రి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్సీపి ఇంటింట ప్రచారం

విశాలాంధ్ర-గంగవరం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి రానున్న ఎన్నికల్లో తిరిగి వైఎస్ఆర్సిపి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ గంగవరం, కొమరవరం, కుసుమరాయి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 58 నెలలుగా వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలకు చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, మరో ఐదేళ్లు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం ప్రజల గడపకే సంక్షేమ పథకాలు చేర వేయాలంటే వాలంటీర్ వ్యవస్థను తిరిగి పునరుద్ధరించాలంటే మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ప్రతి లబ్ధిదారుడు గుర్తించాలన్నారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, రైతు భరోసా,ఫీజు రియంబర్స్మెంట్వాహన మిత్ర, వంటి పథకాలు తిరిగి మనం పొందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని మై ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

దోమతెరలు వినియోగిద్దాం... మలేరియా వ్యాధిని నిర్మూలిద్దాం

ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిద్దాం
చింతపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్

విశాలాంధ్ర -చింతపల్లి/జి.మాడుగుల: మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ విధిగా దోమతెరలను వినియోగించాలని స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్ అన్నారు. మలేరియా వ్యాధి నిర్మూలన దినోత్స వాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. సీలేరు, చింతపల్లి సబ్ యూనిట్ అధికారులు ఆర్ కన్నబాబు, బి.చిట్టిబాబుల పర్యవేక్షణలో స్థానిక ఏరియా ఆసుపత్రి నుంచి అంబేద్కర్ కూడలి వరకు వైద్యారోగ్య సిబ్బందితో వచ్చిన వారు మానవహారం నిర్వహించి అక్కడి నుంచి హనుమాన్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. వేపాకు పొగ.. దోమలకు సెగ, దోమ పుట్టరాదు.. దోమ కుట్టరాదు, దోమల నియంత్రణ మన అందరి బాధ్యత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి, దోమల వ్యాప్తిని అరికట్టండి, మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం, దోమతెరలు వినియోగిద్దాం. దోమ కాటు నుంచి రక్షణ పొందుదాం అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన రెండు రోజులుగా మన్యంలో కురుస్తున్న చిన్నపాటి వర్షాలు కారణంగా జ్వరాలు ప్రబలే అవకాశాలున్నాయని, దగ్గు జలుబు తలనొప్పి, చలిజ్వరం సంభవిస్తే గ్రామంలోని ఆశ కార్యకర్త, ఏఎన్ఎం ల సహకారంతో దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి వెళ్లి రక్త పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. చిన్నపాటి జ్వరాలే కదా అని నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకు ముప్పు వాటిల్లె ప్రమాదం ఉందన్నారు. మురుగు నీటి నిల్వలు దోమలకు ఆవాసాలుగా తయారవుతున్నా యన్నారు. దోమల కారణంగా వ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మలేరియా మహమ్మారి వ్యాపిస్తుందని, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నిర్మూలనకు ప్రతి కుటుంబానికి దోమతెరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆ దోమతెరలను ప్రతిఒక్కరు విధిగా వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈవో జాన్సన్, మలేరియా సూపర్వైజర్ శ్రావణి సంధ్య, హెల్త్ సూపర్వైజర్ శాంత కుమారి, ఎంఎల్ హెచ్ పి‌ఈ లక్ష్మి, ఏఎన్ఎంలుకే విజయలక్ష్మి, ఎస్ వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్స్ సత్య రావు, లక్ష్మణరావు, ప్రకాష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
ఆర్ వి నగర్ వైద్యాధికారులు సౌమ్య, రాజా రవీంద్రనాథ్

విశాలాంధ్ర-చింతపల్లి : వేసవికాలం దృష్ట్యా మన్య ప్రాంతంలోనూ మైదాన ప్రాంతానికి దీటుగా ఎండలు మండుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్ వి నగర్ వైద్యాధికారులు సౌమ్య, రాజా రవీంద్రనాథ్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ నిత్యం శీతల వాతావరణానికి పేరు ఎందుకు కన్నా మన్యంలో నేడు ఎండలు మండుతున్నాయన్నారు. మైదాన ప్రాంతాన్ని తలపించేలా మన్య ప్రాంతంలోనూ వడగాల్పులు వీస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇప్పటికే మన్యంలో వడదెబ్బతో మరణాలు సంభవించే పరిస్థితులు తలెత్తాయన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా మెలగాలన్నారు. వేసవి తాపం వలన శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు పై ప్రభావము చూపే అవకాశం లేకపోలేదన్నారు. దీనివలన మెదడు లోని ఉష్ణోగ్రత నియంత్రించే కేంద్రము దెబ్బతిని వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. దీనినే హీట్ స్ట్రోక్ లేదా సన్ స్ట్రోక్ లేదా వడదెబ్బ అంటారని, ఇది ప్రమాదకరమని, ప్రాణాంతకమని అన్నారు. వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వేడి గాలులు దరి చేరకుండా తెలుపు రంగు గలిగిన పలుచని దుస్తులు ధరించడం ఎండ వేడిమిని తట్టుకునేందుకు గొడుగు వాడడం తలకు టోపీ లేదా రుమాలు ధరించడం, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4గంటల మధ్య కాలంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పని చేయకుండా ఉండడం. దూర ప్రయాణాలు చేయవలసి వచ్చినపుడు ఉదయం 11 గంటల లోపు గాని, సాయంత్రం. 4 గంటలు తరువాత గాని చేయడం మంచిదన్నారు. ఎండలో బయటకు వెళ్ళినప్పుడు చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం. మగత నిద్ర లేదా కలవరింతలు. ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితికి చేరడం తదితర లక్షణాలు కనిపించినట్లైతే సమీపంలోని వైద్యులను సంప్రదించాలన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్ళే ముందు మంచినీరు త్రాగడం.ఎండలో తిరగవలసి వస్తే తప్పనిసరిగా త్రాగునీరు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ప్రదేశానికి తీసుకువెళ్లి, చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరం తుడవాలన్నారు. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు అలా చేస్తూ ఉండాలనీ, చల్లని గాలి తగిలేలా చూడాలన్నారు. డీ హైడ్రేషన్ రాకుండా ఉప్పు కలిపిన మజ్జిగా, గ్లూకోజ్ ద్రావణం లేదా వోరాల్ రీడీ హైడ్రేషన్ ద్రావణం (ఓఆర్ఎస్) త్రాగించాలని, వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించరాదన్నారు. వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని వారు సూచించారు. అదే క్రమంలో ప్రస్తుతం అడపాదడపా కురుస్తున్న చిరుజల్లులతో మరింత అప్రమత్తంగా ఉండాలని, ఒకవైపు వేసవి తాపం మరోవైపు చిరుజల్లుల కారణంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా వ్యాధులు ప్రబల ప్రమాదం ఉన్నందున ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి వారిచ్చే సలహాలు సూచనలు పాటించాలన్నారు.

మీ ఆడబిడ్డను ఆశీర్వదించండి

సంధ్యారాణికి మద్దతుగా కదిలిన పసుపుదండు అభిమాన నాయకురాలికి అడుగడుగునా జన నీరాజనం

విశాలాంధ్ర-సాలూరు రూరల్/టౌన్: పట్టణంలో గురువారం ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి విజయాన్ని కాంక్షిస్తూ పట్టణ పుర వీధుల్లో తెదేపా,భాజపా,జనసేన శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. సంధ్యారాణి గురువారం ఉదయం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో కలసి వెళ్లి మూడవసెట్ నామినేషన్ దాఖలు చేశారు.మధ్యాహ్నం నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన కార్యకర్తలతో పట్టణం లో ప్రధాన వీధులలో ఊరేగింపుగా వెళుతూ భారీ ర్యాలీ నిర్వహించారు.నియోజకవర్గం లోని నాలుగు మండలాల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలోని బోసుబొమ్మ కూడలిలో జనసందోహం నెలకొంది. కార్యకర్తలు నినాదాలు, ఈలలతో పట్టణమంతా హోరెత్తింది.స్థానిక గొల్లవీధి(21 వ వార్డు) కౌన్సిలర్ బందాపు.సీతమ్మ,సతీష్ ల ఆధ్వర్యంలో వార్డు ప్రజలు బోసుబొమ్మ కూడలి లో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించారు.అభిమానుల పూలవర్షం, కేరింతల మధ్య ప్రచారరథం పై ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఊరేగింపు కొనసాగింది.ఈ క్రమంలో పలుచోట్ల భవనాలపై నున్న మహిళలకు, ప్రజలకు, యువతకు సంధ్యారాణి అభివాదం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం వద్ద జాతీయరహదారిపై ఆమె మాట్లాడుటూ మీ ఆడబిడ్డను ఆదరించండని ప్రజలను కోరారు.విశాఖపట్నం లో సముద్రం ఉంటే సాలూరులో ఈరోజు జనసంద్రం ఏర్ప డిందన్నారు. ఈ జన సునామీలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు.ప్రజలందరీ సహకారంతో ఈ పర్యాయం సాలూరులో తెదేపా జెండా ఖచ్చితంగా ఎగురవేస్తామన్నారు. ఎన్డీఏ తరుపున అరుకు ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొత్తపల్లి గీత మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో 60 నెలలు ప్రజలంతా ఇబ్బందులు పడ్డారన్నారు.మరో 60 రోజులు ఓపిక పడితే తెదేపా ప్రభుత్వం వస్తుందని,ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పాలనలో దేశం సుభిక్షింగా ఉందన్నారు. ప్రజలంతా ఆశీర్వదించి కేంద్రం లో బిజెపి,రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలుగా కమలం పువ్వు, సుఐకిల్ గుర్తుపై ఓటువేసి తనను ఎంపిగా,సంధ్యారాణి ని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.పి.భంజ్ దేవ్ మాట్లాడుతూ జగన్ అరాచక పాలన అంతం కావాలంటే ప్రజలంతా ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతు పలకాలన్నారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటు తెదేపా నాయకులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

చివరి రోజు 35 నామినేషన్లు దాఖలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. విజయ సునీత

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : నామినేషన్ల ప్రక్రియలో చివరి రోజైన గురువారం జిల్లాలో 35 మంది అభ్యర్థులు 39 సెట్ల నామినేషన్లు దాఖలు చేసారని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. విజయ సునీత తెలిపారు. అరకు వేలి అసెంబ్లీ నియోజక వర్గానికి 11 మంది అభ్యర్థులు 12 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. అందులో కాంగ్రెస్ తరుపున శెట్టి గంగాధర స్వామి, బి జే పి తరుపున పాంగి రాజారావు ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా సమర్ది భవాని, చండా ఎలియా, సమర్ది గులాబి, వంతల రామన్న, పి. రామకృష్ణ, ఎం. సుజాత, టి. రామదాసు ఒక్కొక్క సెట్టు నామినేషన్ దాఖలు చేయగా కమ్మిడి నిర్మల స్వతంత్ర అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. పాడేరు నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు 13 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. అందులో కాంగ్రెస్ తరుపున సతక బుల్లిబాబు, డమ్మి అభ్యర్థిగా టి. జానకమ్మ, టి డి పి తరపున గిడ్డి ఈశ్వరమ్మ డమ్మి అభ్యర్థిగా కీర్తి మాన్విత, జైభారత్ పార్టీ తరపున డి. నాగేశ్వర రావు, ఆంధ్ర రాష్ట్ర సమితి తరపున జే. రాంబాబు, జై మహాభారత్ తరపున బి. అర్జున రావు ఒక్కొక్క సెట్టు నామినేషన్ దాఖలు చేయగా స్వతంత్ర అభ్యర్థులుగా కె. వెంకట రమేష్ నాయుడు, డి. శివప్రసాదు, డి. సుబ్బారావు, చెట్టి శంకరరావు ఒక్కొక్క సెట్టు నామినేషన్ దాఖలు చేయగా సేగ్గి శ్రీను స్వతంత్ర అభ్యర్థిగా రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. రంపచోడవరం నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు 14 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. అందులో టిడిపి తరపున మిరియాల శిరిషా దేవి, వై ఎస్ ఆర్ సిపి తరపున నాగులాపల్లి ధనలక్ష్మి రెండేసి సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా వైఎస్ఆర్ సిపి తరపున బి.రాఘవ డమ్మీ అభ్యర్థిగా టిడిపి తరపున ఎం.లోవ లక్ష్మి డమ్మి అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు. సిపిఐ (ఎం) తరపున ఎల్. రామారావు, పి. సత్యనారాయణ ఒక్కొక్క సెట్టు నామినేషను దాఖలు చేశారు. కాగా స్వతంత్ర అభ్యర్థులుగా కే. శ్రీను, పి. శ్రీ వెంకటేశ్వర రావు, ఎం. అంజిరెడ్డి, కే. వీర వెంకట సత్యనారాయణ, టి. అశోక్ కుమార్, బి. వెంకటేష్, ఒక్కొక్క సెట్టు నామినేషన్ దాఖలు చేశారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - సీలేరు... సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీలేరు వైద్యాధికారి డాక్టర్ ఎస్కె.మస్తాన్వల్లి మాట్లాడుతూ దోమ ఉనికిపై దండయాత్రగా ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వృద్ధిని తగ్గించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె.జోజిబాబు, హెచ్ఎస్ ఎన్.త్రినాథరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఎల్టి శివ, ఏఎన్ఎం కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి పి అప్పలనర్సయ్యను, ఎమ్మెల్యే అభ్యర్థి శతక బుల్లి బాబును గెలిపించాలి

విశాలాంధ్ర-జి మాడుగుల : మండలం సోలభం పంచాయితీ పరిధిలో గేమ్మెల్ బార్ బంగారూబుడే. చెరువు బంధం గ్రామాలలో విస్తృతంగా పర్యటించి సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి అప్పలనర్సయ్యని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శతక బుల్లి బాబును గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోర్ర సర్బునాయుడు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి పి అప్పలనర్సయ్యను అలాగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని శతక బుల్లి బాబును గెలిపిస్తే జీవో నెంబర్ 3 చట్టబద్ధత కోసం గిరిజన ప్రాంతంలో 100% ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వడానికి కృషి, 1/70 చట్టం ప్రతిష్టంగా అమలు చేయడం కొరకు అలాగే బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకుండా పార్లమెంటులో గిరిజనుల పక్షాన మాట్లాడడం కోసం అలాగే ఈ గ్రామాల పరిధిలో రోడ్డు, మంచినీరు సమస్య తీవ్రంగా ఉంది. అలాగే పోడుభూములకు పట్టాలు, అంత్యోదయ కార్డులు, గృహాలు మంజూరు చేస్తామని ఎంపీ అభ్యర్థి తరపున హామీ ఇస్తున్నామన్నారు. కావున ఈ గ్రామాల ప్రజలంతా సుత్తి కొడవలి నక్షత్రం, హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరడమైనది. ఇందుకు గ్రామస్తులు మాట్లాడుతూ తప్పకుండా ఎంపీ అభ్యర్థి అప్పలనర్సయ్యను గెలిపించుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ .ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. కొర్ర సర్బ్ నాయుడు, సిదేరి చినమి పాంగి గణేష్. గ్రామస్తులు కోర్ర నర్సింగారావు కోర్ర సత్తిబాబు. పాంగి సన్యాసిరావు. వంతల గోపాలరావు.సిదేరి గురుమూర్తి.3 గ్రామాలు ప్రజలు పాల్గొన్నారు.

సెక్టోరల్, రూట్ అధికారులతో సమావేశం

విశాలాంధ్ర-వి. ఆర్. పురం : జనరల్ ఎలక్షన్స్ - 2024 లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని సెక్టోరల్ , రూట్ అధికారులతో తహసీల్దార్ కార్యాలయములో స్థానిక తహసీల్దర్ మౌలానా పాజిల్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ పోలింగ్ బూత్ లో ఏర్పాట్లు, పోలింగ్ రోజు పోలైన ఓట్ల యొక్క శాతము 2 గంటలకు ఒకసారి తెలియజేయుటకు కమ్యూనికేషన్ ప్లాను, రన్నర్ల ఏర్పాటు, క్యూ లైన్ మేనేజ్మెంట్ ఏర్పాట్లు, దివ్యాంగులకు వీల్ చైర్ ల ఏర్పాటు, ఓటర్లకు తాగునీరు తదితర ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది యొక్క రవాణా వారికి కావలసిన వసతి సదుపాయములు ఏర్పాట్లు చేయుటకు త్వరితగతిన అన్ని రకముల చర్యలు, ఏర్పాట్లు చేయవలసిందిగా తగు సూచనలను దిశా నిర్దేశము తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరిని ఆశీర్వదించండి

తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్

విశాలాంధ్ర -కురుపాం: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన , బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిని తోయక జగదీశ్వరి కి సైకిల్ గుర్తు పైన , ఎంపీ అభ్యర్థి కొత్త పిల్లి గీత కు కమలం గుర్తు పై ఓటు వేసి ఆశీర్వదించాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ కురుపాం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రజలు ను కోరారు.గురువారం కురుపాం మేజర్ పంచాయతీ లో సీతంపేట, పుతికవలస, పాత కురుపాం మరియు శివన్నపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా సూపర్ సిక్స్ పథకాలు, భవిష్యత్తు లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక అమలు చేయాలని యోచిస్తున్నా అంశాలు వివరించారు., ఐదేళ్ల పాలనలో కుంటు పడిన అభివృద్ధి వివరించారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేష్ , బిజేపి నాయకులు దూలికేశ్వరావు,బాలంకి, టీడీపీ మండల కన్వీనర్ కలిసెట్టి కొండయ్య , మాజీ ఎంపీపీ రమణమూర్తి, మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్, చందక రామక్రిష్ణ పాల్గొన్నారు. కార్యక్రమం లో తెలుగు దేశం, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థిగా మరో నామినేషన్ దాఖలు చేసిన జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం : వైఎస్ఆర్సీపీ పార్వతీపురం ఎంఎల్ఏ అభ్యర్థిగా అలజింగి జోగారావు గురువారంనాడు మరో సెట్ నామినేషన్ సుదాఖలు చేశారు. మధ్యాహ్నం విచ్చేసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అయిన ఆర్డీఓ కె.హేమలతకు అందజేసారు. ఆయనతో పాటు టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, పార్వతీపురం జడ్పీటిసి బలగ రేవతమ్మలు పాల్గొన్నారు.

సీతాపురంలో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఎటపాక: యటపాక మండలం సీతాపురం గ్రామంలో తెలుగు దేశం పార్టీ యూనిట్ ఇంఛార్జి బాచినేని మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వారి సతీమణి తోటపల్లి ఎంపీటీసీ దివంగత బాచినేని శ్రీదేవి గ వారి మామ చంద్రు రాధాకృష్ణ జ్ఞాపకార్థం చలివేంద్రం వారి చేతులమీదుగా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కిలారి వెంకన్న మరియు అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్, యటపాక మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, యటపాక మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మారాసు గంగాధర్, బీజేపీ జిల్లా నాయకులు బొల్లా ప్రసాద్, సీనియర్ నాయకులు ఏవూరీ వెంకన్న, దుద్దుకూర సతీష్ , వెంకన్న , కొట్టే బాబు, ప్రసాద్ , మల్లికార్జున్ తదితరుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ఉచిత ఏర్పాటు చేసారు. వేసవి కాలం దృష్ట్యా చల్లని మంచినీరు ప్రజల కోసం ఏర్పాటు చేసారు.

ఎన్నికల ప్రచారంలో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయక్రిష్ణ

విశాలాంధ్ర-సీతంపేట : పెద్దపొల్ల,చిన్న పొల్ల,నాయికం గూడ గ్రామాలకీ చెందిన ప్రజానీకం మంగళ హారతులుతో ఉమ్మడి పార్టీల జనసేన అభ్యర్థి నిమ్మక జయక్రిష్ణకు స్వాగతం పలికారు. గ్రామ ముఖ ద్వారం నుండి గ్రామ పుర వీధుల్లో ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు.ఈ సంద్భంగా గ్రామా ప్రజలు మాట్లాడుతు ఇన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోలేని మా గ్రామాలను గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి పునాది వేస్తామని గ్రామ ప్రజానీకం తెలియజేసారు మిమ్మల్ని గెలిపించుకోవలసిన బాధ్యత మా అందరిపై ఉందని 2024 ఎన్నికల్లో మిమ్మల్ని ఎమ్మెల్యేని చేస్తామని నిమ్మక జయక్రిష్ణకి గ్రామ ప్రజానీకం హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ తోటపల్లి ప్రాజెక్ట్

మానసిక ఉల్లాసానికి దోహదపడేవి క్రీడలు

సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన ఎంపీపీ అనూష దేవి సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత తో కలిసి ఆమె గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ద యూనిటీ కప్ సెకండ్ సిరీస్ హార్డ్ టెన్నిస్ బాల్ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా క్రీడాకారులను వారు పరిచయం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు దాతలు విరివిగా విరాళాలు ఇచ్చి సహకరించారన్నారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ విజేతకు 50 వేల రూపాయలు, ద్వితీయ విజేతకు 20 వేల రూపాయల నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు అదే క్రమంలో నల్లల శివ సాయి వీ డి ఎస్ ఆర్థిక సహకారంతో విన్నర్ ట్రోఫీ, కేపీ రాజు ఆర్థిక సహాయంతో రన్నర్ ట్రోఫీ, స్థానిక ఎంపీటీసీ దారలక్ష్మి, మత్యరాజు దంపతుల ఆర్థిక సహాయంతో బెస్ట్ టీం ట్రోఫీ లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు ఎంపీపీ అనూష దేవి 20వేల రూపాయలు, సర్పంచ్ పుష్పలత, హేమంత్ దంపతులు పదివేల రూపాయలు, స్థానిక ఇంజనీరింగ్ జేఈలు (జ్యోతి బాబు, లోకేష్ లు) 20వేల రూపాయలు, ప్రసాద్, నాగేంద్ర లు సంయుక్తంగా పదివేల రూపాయలు అందించారని, అదేవిధంగా టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన వివిధ అవసరాలను గ్రామంలోని యూత్ సమకూర్చాలని వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయభారతి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస పాత్రుడు, అధ్యాపకులు లీలా పావని, కేజియా, సంతోషి, రమణ, బాలరాజు, జగదీష్ బాబు, నిర్వాహకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

పసుపుమైన పార్వతీపురం

టిడిపి, జనసేన, బీజేపి కార్యకర్తలు, మహిళలతో కిటకిటలాడిన పార్వతీపురం

విశాలాంధ్ర-పార్వతీపురం : గురువారంనాడు పార్వతీపురం మన్యం జిల్లాకేంద్రం పసుపుజనంతో, టీడీపి, జనసేన, బీజేపి జనసంద్రంతో, అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఎక్కడ చూసిన జనమే. పార్వతీపురం శాసనసభ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపి ఎంఎల్ఏ అభ్యర్థిగా బోనెల విజయ్ చంద్ర గురువారం నామినేషన్ల ప్రక్రియకోసం నియోజక వర్గంలోని (సీతానగరం, పార్వతీపురం, బలిజిపేట మండలాలతో పాటు పార్వతీపురం పురపాలక సంఘంలోని మూడు పార్టీల ప్రజాప్రతినిదులు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, బొబ్బిలి ఎంఎల్ఏ అభ్యర్థి బేబీనాయన, జనసేన నేతలు ఆదారు మోహనరావు, బాబుపాలురు తదితర కీలకనేతలు ర్యాలీలో పాల్గొన్నారు.వాడ వాడలా నుండి వచ్చిన జనంతో,వాహనాలతో పార్వతీపురం కిక్కిరిసిపోయింది. జైచంద్రబాబు, జై టీడీపీ, జై పవన్ కళ్యాణ్, జై జనసేన, జై మోడీ, జైబీజేపీ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మేళతాళాలతో తప్పెట గుళ్ళతో వివిదరకాల వాయిద్యాలతో ర్యాలీజరగ్గా గజమాలలతో విజయ్ చంద్రను సత్కరించి అభినందించారు. పెద్దఎత్తున జనాన్ని సమీకరణ చేయడంలో విజయ్ చంద్ర సఫలీకృతులయ్యారు.పార్వతీపురం పాత బస్ స్టాండ్ నుండి పార్వతీపురం పురవీదుల గుండా ర్యాలీను నిర్వహించి,45డిగ్రీల ఎండను సైతం లెక్క చేయకుండా ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయం వరకు విచ్చేసి మిట్ట మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేశారు.

ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం

వైకాపా అభ్యర్థులను గెలిపించుకుందాం
వైకాపా నాయకుడు బెన్నిబాబు

విశాలాంధ్ర -చింతపల్లి : అభివృద్ధితోపాటు లబ్ధిదారుల చెంతకు సంక్షేమాన్ని చేరువచేసే వైకాపా బలపరిచిన అభ్యర్థులను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు వనగల బెన్ని బాబు ఆధ్వర్యంలో కప్పలు గ్రామం లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము అందించని విధంగా రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన లబ్ధిదారులైన ప్రతి ఒక్కరికి గడపగడపకు సంక్షేమాన్ని చేరువచేసిన ప్రభుత్వం వైకాపా అన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో వైకాపా బలపరిచిన అరకు పార్లమెంట్ అభ్యర్థి గుమ్మ తనుజా రాణి, పాడేరు శాసనసభ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు లను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించి వైయస్ జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని పార్టీ శ్రేణులతో పాటు ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలో బ్యారీ ర్యాలీ నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురంలో గురువారం టిడిపి, జనసేన, బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర నామినేషన్ కోసం పెద్దఎత్తున జనాలు తరలి వచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున పూలును జల్లి అభిమానాన్ని చాటుకున్నారు. గజమాలతో కూడా విజయ్ చంద్రను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం

విశాలాంధ్ర -బెలగాం : ప్రపంచ మలేరియా దినోత్సవం కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. జగన్నాథరావు పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా నివారణకు అందరి సమన్వయంతో సమిష్టి కృషి చేయాలని, సమానత్వ సాధనకోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మలేరియా నియంత్రణకు దోమల వ్యాప్తిని అరికట్టడం ప్రధానమని, అందుకుగాను పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని తద్వారా దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి సూచించారు. జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలున్న వారిని గుర్తించడం జరుగుతుందని, అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో మలేరియా నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, కన్సల్టెంట్ రామచంద్రుడు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జె. నగేష్ రెడ్డి, డెమోలు యోగీశ్వరరెడ్డి, సన్యాసిరావు, వైద్యారోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్లో సాలూరు విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-సాలూరు రూరల్: జెఈఈ మెయిన్స్ ఫలితాలలో సాలూరు కి చెందిన మరడాన సాయి శివ లోచన్ ప్రతిభ కనబర్చాడు.మరడాన మోహన్,సునీత అను ఉపాధ్యాయ దంపతుల కుమారుడైన సాయి శివ లోచన్ గురువారం విడుదల అయిన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో 99.99 శాతం స్కోర్ తో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 93 వ ర్యాంక్,ఓబిసీ కేటగిరిలో 16 వ ర్యాంక్ సాధించాడు.విజయవాడ చైతన్య కాలేజ్ లో ఇంటర్మీడియట్ చదువుకున్న లోచన్ జెఈఈ లో మంచి ర్యాంక్ రావడంతో సుప్రసిద్ధ ఇంజనీరింగ్ కళాశాలలో సీటు దక్కే అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు.జాతీయ స్థాయిలో మంచి ర్యాంక్ సాధించిన సాయి శివ లోచన్ కి కుటుంభసభ్యులతో పాటు పలువురు అభినందించారు.